# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శనివారం | 26 | అక్టోబర్ | 2024 పేజీలు: 9


## ఐటి కంపెనీలు పిపిపి పద్ధతిలో
# కలిసి పని చేస్తే సత్ఫలితాలు

సీసీ కెమెరాలు, విద్యుత్తు, సెక్యూరిటీ అంశాలపై స్పందించిన సిపి

విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు కృషి చేయాలి

నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బగ్చీ



2

## రాష్ట్ర పర్యాటక రంగానికి
# పునర్వైభవం

కొత్త టూరిజం పాలసీ రూపొందిస్తున్నాం..ఏప్రిల్ 2025 నుండి అమల్లోకి రానున్న పర్యాటక హిత పాలసీ

పర్యాటకులను ఆకర్షించేలా, స్టేక్ హెూల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పన

టెంపుల్, ఎకో, వెల్ నెస్ టూరిజంలతో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ఫిల్మ్ టూరిజం డెవలప్ మెంట్ కు ఏపీ అనుకూలం..తెలుగు సినీ ఇండస్ట్రీతో చర్చించి ఏపీలో చలనచిత్ర అభివృద్ధికి చర్యలు..ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందించేందుకు హామీ

సీఐఐ టూరిజం అండ్ ట్రావెల్ సమ్మిట్-2024 లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి




విశాఖపట్నం, అక్టోబర్ 25 మనం న్యూస్: : 2025-30 కి సంబంధించి 5 ఏళ్లకు కొత్త టూరిజం పాలసీని రూపొందిస్తున్నామని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి పునర్ వైభవం వస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం విశాఖపట్నంలోని హెూటల్ ఫోర్ పాయింట్స్ బై షెర్టాన్ లో జరిగిన సీఐఐ టూరిజం అండ్ ట్రావెల్ సమ్మిట్ లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని ప్రసంగించారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించడం శుభపరిణామని, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఏప్రిల్ 2025 నుండి కొత్త పర్యాటక హిత పాలసీ అమల్లోకి రానుందన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా, స్టేక్ హెూల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పన చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 27వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ పర్యాటక దినోత్సవంలో రాష్ట్ర పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారని తెలిపారు. ఇండస్ట్రీలకు ఇచ్చే బెనిఫిట్స్ అన్నీ టూరిజానికి

..మిగతా 2లో




## స్వంత అవసరాలకు ఇసుక
# ఎక్కడి నుండైనా ఎంతైనా తెచ్చుకోవచ్చు

మార్చి 31 లోగా నిర్మించని ఇళ్ళు రద్దు


జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో పేర్కొన్న మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యా రాణి

ఉపాధి హామీ పనులన్నీ పంచాయతీల తీర్మానం తోనే జరగాలి - జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు

జిల్లాలో ఇసుక కొరత లేదు - జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

గుర్ల డయేరియా మరణాలకు పరిహారం ఇవ్వాలని తీర్మానం

9



# విశాఖ వేదికగా రంజీ మ్యాచ్

నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

హిమాచల్‌ప్రదేశ్‌తో తలపడనున్న ఆంధ్ర జట్టు



9

## సైబర్ నేరాల పట్ల ప్రజల్లో
# అవగాహన పెంచండి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

7





# ఐటి కంపెనీలు పిపిపి పద్ధతిలో కలిసి పని చేస్తే సత్ఫలితాలు

**సీసీ కెమెరాలు, విద్యుత్తు, సెక్యూరిటీ అంశాలపై స్పందించిన సిపి**

**విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు కృషి చేయాలి**

**నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బగ్చి**

మధురవాడ అక్టోబర్ 25 మనం న్యూస్ : విశాఖ బ్రాండ్ ఇమేజ్ను పెంచడం ద్వారా పలు పరిశ్రమలు రావడానికి అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ బ్రాండ్ ఇమేజ్ని పెంచడానికి కృషి చేయాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్జి చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం మధురవాడలోని విశాఖ ఐటి సెజ్లో సింబోసిస్లోలో వివిధ ఐటి పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలు తెలుసుకున్నారు.సింబోసిస్ సిఈవో నరేష్ కుమార్ మాట్లాడుతూ ఐటి సెజ్లో పోలీసు పెట్రోలింగ్ పెంచాలని, చాలా చోట్ల వీధిలైట్లు వెలగడం లేదని, సీసీ కెమేరాలు లేవన్నారు. పైగా ఇండియాలో టాప్ 10(సీతా)సిటీస్ జాబితాలో విశాఖపట్నం లేక పోవడం పెద్ద లోటుగా ఉందన్నారు. ఇటువంటివి విశాఖ బ్రాండ్ ఇమేజ్ని దెబ్బతీస్తున్నాయన్నారు. గంజాయి సేవించే వారు సిటీలో 82 చోట్ల వీధిలైట్లు ధ్వంసం చేస్తున్నట్టు జీవీఎంసీ అధికారులు గుర్తించారన్నారు. మౌర్యటెక్ ప్రతినిధి అరవింద్ మాట్లాడుతూ అస్థవ్యస్థమైన ట్రాఫిక్, ట్రాన్స్పోర్ట్, సెక్యూరిటీ సక్రమంగా లేకపోవడంతో ఇతర పలు పారిశ్రామిక వేతలు ముందుకు రావడం లేదన్నారు. ఐటి జంక్షన్ కి సమీపంలో వైన్ షాపు ఉండడం మహిళా ఉద్యోగుల బభ్రతకు ముప్పుగా




ఉందని ఇన్ఫోసిస్ ప్రతినిధి చెప్పారు. తమ కంపెనీలో సిబ్బంది డ్యూటీ రాత్రి 11.15కి పూర్తవుతుందని, సరియైన ట్రాన్స్పోర్ట్, రక్షణ లేక గమ్య స్థానాలాకు చేరుకోవడానికి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పతుడుతన్నట్టు మెడ్ టెక్ ప్రతిని చెప్పారు.ముఖ్యంగా కార్ షెడ్ వద్ద ట్రాఫిక్ సమస్య నిత్యం వేధిస్తుందని, ట్రాఫిక్ డైవర్షన్కు చర్యలు చేపట్టాలని, కార్షెడ్ నుంచి ఐటి సెజ్కి వచ్చే రోడ్డులో రోడ్డుమేదనే చిల్లర దుకాణాలు ట్రాఫిక్ మరింత ఇబ్బంది అవుతున్నాయని మరి కొందరు చెప్పారు. వీటిపై సీపీ శంఖబ్రత బాగ్జి స్పందిస్తూ రిక్రూట్మెంట్ లేక సిబ్బంది కొరత. పెట్రోలింగ్ వాహనాలు పూర్తి స్థాయిలో లేకపోవడం వంటివి ఉన్నాయన్నారు. ముఖ్యంగా వీధిలైట్లు ఎక్కడా లోటు లేకుండా ఉండాని, సీసీ కెమెరాలు ఏర్పాటు, వాటి మానటరింగ్ చేస్తూ పోలీస్ స్టేషన్కి అనుసంధానం చేయాల్సి ఉందన్నారు. వీధిలైట్లు ఏర్పాటు జరిగితే చీకట్లు తొలగిపోతాయని అప్పుడు భయం పోతుందన్నారు. అంతా పీపీపీ పద్ధతిలో కలసి పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. అన్నింటికీ ప్రభుత్వం మీద ఆధారపడితే పనులు ఆలస్యం అవుతాయన్నారు. సీసీ కెమేరాలు ముఖ్యంగా ఫేస్ రికగ్నేషన్, నెంబర్ ప్లేట్ రికగ్నేషన్, బ్యాకప్ కలిగి ఉండాలన్నారు. సిటీ ఇమేజ్ దెబ్బతికుండా జాగ్రత్త వహించాలన్నారు. తన నెంబరు అందరికీ ఇచ్చానని, రాత్రి 2, 3 గంటలు అయినా ఫోన్ కి అందుబాటులో ఉంటానన్నారు . కొందరు దీన్ని సక్రమంగా వినియోగించుకోవడం లేదన్నారు. సేఫ్ సిటీ ఎంపికలో కేసులు నమోదే ప్రామాణికం కాకూడదన్నారు.

# రాష్ట్ర పర్యాటక రంగానికి పునర్వైభవం

మొదటి పేజీ తరువాయి...

కూడా కల్పిస్తామన్నారు. పర్యాటక అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ లతో ముందుకు వస్తే ప్రభుత్వ పరంగా రాయితీలు కల్పిస్తామన్నారు. మొత్తం ఉపాధి కల్పనలో టూరిజం ద్వారా కనీసం 20 శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారని మంత్రి వివరించారు. రాష్ట్ర పర్యాటకానికి సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ఊరట ఇచ్చే మాట చెప్పారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. వివిధ వర్గాల నుంచి తీసుకున్న సమాచారంతో కార్యాచరణ ప్రారంభించామన్నారు.

కేరళ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని వనరులున్నాయని అందులో భాగంగా 974 కి.మీల సుదీర్ఘ తీర ప్రాంతం, పదుల సంఖ్యలో బీచ్ లు, అపార సహజ వనరులు, నదులు, చరిత్ర, సంస్కృతి, ప్రాచీన ఆలయాలు, బౌద్ధారామాలు, వన్య ప్రాణి అభయారణ్యాలు, జాతీయ పార్క్ లు ఇలా ఎన్నో విధాలుగా పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాలు ఉన్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా టెంపుల్, ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్నామని తద్వారా సత్ఫలితాలు సాధిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కృషితో కేంద్ర ప్రభుత్వం సై తం స్వదేశీ దర్శన్, ప్రసాద్ తదితర పథకాలతో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని వృద్ధి చేయడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. వందల కోట్ల కేంద్ర ప్రభుత్వ పర్యాటక పథకాల నిధులతో పర్యాటకాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహకారం ఉంటుందని దక్షిణాది రాష్ట్రాల పర్యాటక మంత్రుల సదస్సులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేశామని త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. రాష్ట్రంలో బీచ్ టూరిజం అభివృద్ధి చేసి జనవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. సినిమాలు, లఘు చిత్రాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రాచుర్యం కల్పిస్తామన్నారు. దేశంలో 3వ అతిపెద్ద సముద్రతీరం ఏపీలో ఉన్నప్పటికీ కేవలం రుషికొండ మాత్రమే బ్లూఫాగ్ బీచ్ గా ఎంపికైందని దానితో పాటు అందమైన కాకినాడ, సూర్యలంక, మైపాడు, రామాపురం బీచ్ లున్నాయని గుర్తుచేశారు. గత




ప్రభుత్వ అనాలోచిత విధానాలు, అక్రమాల వల్ల పర్యాటక రంగం కుంటుపడిందని తద్వారా పర్యాటకంగా రాష్ట్రం చాలా నష్టపోయిందని మంత్రి విమర్శించారు.

ఎండో మెంట్, ఫారెస్ట్, టూరిజం మంత్రులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైందని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. టెంపుల్, ఎకో టూరిజం అభివృద్ధికి అవసరమైన సలహాలు తీసుకొని ముందుకెళ్తామన్నారు. రాష్ట్రంలో అధ్యాత్మిక ప్రాంతాలుగా తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం తదితర ప్రాంతాలున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 90 శాతం మంది అధ్యాత్మిక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులేనని ఈ క్రమంలో ఉదాహరణకు సింహాచలం లాంటి ప్రాంతానికి పర్యాటకుడు వస్తే సమీపంలోని లంబసింగి, అరకులోయ, మారేడుమిల్లి తదితర ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ లు అభివృద్ధి చేయాలని భావిస్తున్నామని తద్వారా ఆయా ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు మూడు, నాలుగు రోజుల పాటు ఉండే విధంగా మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రిసార్ట్ లు, జంగిల్ సఫారీలు, రోప్ వేలు, ఐకానిక్ బ్రిడ్జిలు, అడ్వెంచరస్ యాక్టివిటీస్, వాటర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ద్వారా టెంపుల్ టూరిజంతో పాటు ఎకో టూరిజం డెవలప్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా తొట్లకొండ, శాలిహుండం తదితర ప్రాంతాల్లో బౌద్ధారామాలు అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో భాగంగా నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ నగరంగా దక్షిణ భారత దేశంలో విశాఖకు చోటు కల్పించడం గర్వించదగ్గ అంశమన్నారు. విశాఖపట్నంను క్రూయిజ్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విశాఖపట్నం నుండి చెన్నై, పుదచ్చేరి ప్రాంతాలకు వెళ్లేలా లగ్జరీ క్రూయిజ్ లు ఏర్పాటు చేసి క్రూయిజ్ టూరిజం డెవలప్ చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒబెరాయ్, తాజ్ లాంటి ప్రఖ్యాత సంస్థలు ముందుకొచ్చాయని, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హెూటళ్లు పెడతామని చెప్పడం సంతోషకరమన్నారు.

ఏపీలో సినీరంగం అభివృద్ధి చెందాలని మంత్రి కందుల దుర్గేష్ కాంక్షించారు. రాష్ట్రంలో ఫిల్మ్ టూరిజం అభివృద్ధి చెందేందుకు మంచి అవకాశాలున్నాయని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. చిత్రపరిశ్రమ అభివృద్ధికి విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విశాఖలో షూటింగ్స్ కోసం సింగిల్ విండో సిస్టం తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో ఫిల్మ్ టూరిజం డెవలప్ మెంట్ కు సంబంధించి ఏ పాలసీలు అమలు చేస్తే బాగుంటుందో సూచించాలని సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ ను కోరారు. పీపీపీ విధానంలో ముందుకెళ్లి అభివృద్ధి చేసుకుందామని సూచించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సినిమా షూటింగ్ జరుగుతున్నాయని, ఇదే క్రమంలో చిత్ర పరిశ్రమను వృద్ధి చేసుకోవాల్సిన అవసరముందని మంత్రి అభిప్రాయపడ్డారు. తద్వారా పలువురికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ విషయంపై సినీ ఇండస్ట్రీ పెద్దలతో విజయవాడలో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చిద్దామన్నారు. సినిమా ఇండస్ట్రీ కోరిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఇప్పటికే టికెట్ల రేట్ల విషయంలో తాము చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగే షూటింగ్ లకు సంబంధిత ప్రాంతాల పేర్లను ప్రదర్శించాలని కోరారు. తద్వారా ఏపీ టూరిజం మరింత వృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రుషికొండ భవనాలను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై నెలరోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్, సురేష్ ప్రొడక్షన్స్ సీఈవో, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు, సీఐఐ విశాఖపట్నం ఛైర్మన్ రాజేష్ గ్రంధి, సీఐఐ విశాఖపట్నం వైస్ ఛైర్మన్ వి.అజయ్ కుమార్, సీఐఐ టూరిజం ప్యానెల్ కన్వీనర్ రాజీ ఇందుకూరి, జేఎల్ఎల్ ప్రతినిధి జెర్రి కింగ్స్లే, సీనియర్ డైరెక్టర్ ఎస్. రాబిన్, సీఐఐ ప్రతినిధులు వి. మురళీకృష్ణ, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్. రాజారెడ్డి, ఇమాజికా వరల్డ్ ఎంటర్టైన్ మెంట్ లిమిటెడ్ సీఈవో ధీమంత్ బక్షి, హాలిడుస్ బిజినెస్, యాత్రా ఆన్ లైన్ లిమిటెడ్ సీఓఓ క్రిషన్ సింగ్, హాలిడే వరల్డ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ మోహన్, బుక్ మై షో వర్దన్ సిగటాపు, నీతి ఆయోగ్ కన్సల్టెంట్ మన్వేంద్ర జైన్ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి పార్టీలో నాయకులు కార్యకర్తలు

# త్యాగాలతోనే ప్రజలకు మేలు



**మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి**

విశాఖపట్నం అక్టోబర్ 25 మనం న్యూస్: కూటమి పార్టీలో నాయకులు, కార్యకర్తలు త్యాగాల తోనే ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు మేలు జరిగిందని ఇంచార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. విశాఖ టిడిపి కార్యాలయంలో కూటమి నేతలు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విశాఖజిల్లా బాధ్యతలు అప్పగించారని అన్నారు.

బాధ్యతగా పనిచేసి వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా అన్నారు. విశాఖ కాస్మోపాలిటన్ నగరం, ఇక్కడి ప్రజలు చాలా సౌమ్యులు గా చెప్పుకొచ్చారు. విశాఖలో ఆంధ్ర మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ చదివాను అని తాను చదువుకున్న రోజుల్ని గుర్తు చేసుకున్నారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందన్నారు. విశాఖలో ఏ ప్రాంతాన్ని వదలకుండా వైసిపి నేతలు కబ్జాలు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా ప్రజలకు జవాబుదారి పాలన ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపు పాలన పోగొట్టడానికి 3 పార్టీల కార్యకర్తలు త్యాగాలు చేశారని ప్రశంసించారు. కష్టపడి పనిచేసిన వారందరికీ న్యాయం జరుగుతుందన్నారు.

అమరావతితో పాటు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం అని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నుంచి భీమిలి కి వచ్చే రహదారి అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. రాష్ట్రంలో అతిసార పాపం జగన్ దేనని... గత ఐదేళ్ల పంచాయతీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కి నిధులు ఇవ్వలేదు అని దుయ్యబట్టారు. లోకేష్ గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని, ఐదేళ్లలో ఏయూ లో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. వైసీపీ పాపాలను ప్రక్షాళన చేస్తున్నాం అన్నారు. విశాఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కూటమి నేతలంతా కలిసికట్టుగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశానికి టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భరత్, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు హాజరయ్యారు.



## బిజెపి సభ్యత్వాల లక్ష్యాలను చేరుకోవాలి

**మాజీ డిసిసిబి చైర్మన్ చల్లా సత్యనారాయణమూర్తి**

కే కోటపాడు అక్టోబర్ 25 : బిజెపి సభ్యత్వ నమోదులో లక్ష్యాలను ఈ నెలాఖరులోగా సాధించాలని మాజీ డిసిసిబి చైర్మన్ బిజెపి సీనియర్ నాయకులు చల్ల సత్యనారాయణ మూర్తి కోరారు. శుక్రవారం స్థానిక గౌరీ కళ్యాణమండపంలో మండల బిజెపి కార్యకర్తల విస్తృత సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు కొట్టాన ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. వందకు పైగా సభ్యత్వలతో ఇప్పటికే 30 మంది కొంతమేర లక్ష్యాలను సాధించామని 5వేలకు పైగా సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా ప్రతి బిజెపి కార్యకర్త పనిచేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజల వద్దకు ఇంటింటికి తిరిగి ఆన్లైన్ సభ్యత్వాలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ ప్రముఖ్ జనపరెడ్డి సూర్యనారాయణ, వర్రి వెంకటరావు పైల అమ్మాజీ శరగడం సన్యాసినాయుడు ఇమంది సన్యాసిరావు కుమార్ అప్పారావు బండారు శ్రీరామ్ మూర్తి సూర్యరొంగలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు విధివిధానాలపై

# అవగాహన పెంచుకోవాలి

**జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి - పి. నారాయణమూర్తి**



విశాఖపట్నం అక్టోబర్ 25 మనం న్యూస్: ప్రభుత్వ విధులు నిర్వర్తించే దగ్గర ఆ ప్రాంత అభివృద్ధి స్థితిగతులపై సంబంధిత ఉద్యోగి పట్టు సంపాదించాల్సిన అవసరం ఎంతైనా అవసరం ఉందని విశాఖ జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. నారాయణమూర్తి చెప్పారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో తనను కలిసిన 'మనం' ప్రతినిధి తో పలు అంశాలను చర్చించారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో 39 మండలాలు ఏర్పాటు కాగా విశాఖలో 4 మండలాలు, అనకాపల్లిలో 24 మండలాలు ఉన్నాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాలు ఏర్పాటయ్యాయి అన్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులకు ప్రత్యేక శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. జిల్లా పరిషత్ ఉద్యోగులకి, ఎంపీడీవోలుకి, టీచర్లకు, ఎహెచ్ఎం, ఉద్యోగులకి విధివిధానాలు తెలుసుకునేందుకు మంచి అవకాశం ఉందన్నారు. ఉద్యోగులు భవిష్యత్తులో వాళ్ల పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్ల విషయంలో లోన్ ఎకౌంటు, ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ నుంచి అప్లై చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఉమ్మడి విశాఖలో 6,579 ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్లు ఉన్నాయని గణాంకాలు వెల్లడించారు. జిల్లాపరిషత్ ఫండ్స్ విషయంలో 39 మంది జడ్పిటిసిలు,10 నంది శాసనసభ్యులు, ఇద్దరు పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు కలిసి అభివృద్ధి తదితర అంశాలను తీర్మానం చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధుల సమావేశంలో తీర్మానాల ఆమోదం అనంతరం దీని ప్రకారం 15వ ఆర్థిక సంఘం అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.

ఈ క్రమంలో జిల్లాపరిషత్ ఆస్తులు బాధ్యతాయుతంగా పరిరక్షించడం జరుగుతుంది అన్నారు.

గత కాలంలో కొత్తపల్లి మండలం పశ్చిమగోదావరి జిల్లా నూటికి నూరు శాతం సౌచాలయం ( సులభ కాంప్లెక్స్ ) లను ఏర్పాటు చేయడం జరిగింది అని గర్వంగా చెప్పారు. ఎంపీడీవో గా ఉండి అదనంగా డిప్యూటీ సీఈఓ గా బాధ్యతలు చేపట్టడం సీనియర్ అధికారిగా గౌరవంతో పాటు బాధ్యతగా భావిస్తున్నాను అన్నారు. మొత్తం గడిచిన సర్వీస్ లో జిల్లాపరిషత్ పై పూర్తి అవగాహన సాధించినట్లుగా పేర్కొన్నారు.

## మంత్రి బాలాంజనేయ స్వామిని ఘనంగా సన్మానించిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం అక్టోబర్ 25 మనం న్యూస్: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన కూటమి శ్రేణుల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి కి సౌత్ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ శాలువా వేసి, బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రసంగిస్తూ రానున్న రోజుల్లో జిల్లా అభివృది తో పాటు , సౌత్ నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించాలని కోరారు. సౌత్ లో అనేక కార్యక్రమాలు చేపట్టి , నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యాలయంలో టీడీపీ పెద్దలు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, వివిధ హోదాల్లో వున్న కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో పశు గణన కార్యక్రమం ప్రారంభం

**కలెక్టరు విజయ క్రిష్ణన్**



విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో: అనకాపల్లి, అక్టోబరు 25 మనం న్యూస్: జిల్లాలో శుక్రవారం నుండి పశు గణన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయ చాంబరులో జరిగిన సమావేశంలో పశు గణన గోడ పత్రిక, గణన కిట్లను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 21వ జాతీయ పశు గణన ప్రక్రియ కింద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నాలుగు నెలలలో ఈ ప్రక్రియ పూర్తిచేయాలని అదికారులను ఆదేశించారు. జిల్లాలోని 24 గ్రామీణ మండలాలతో పాటు, పట్టణ ప్రాంతాల్లోనూ పశు గణన చేపడతామన్నారు. జిల్లా లోని ప్రతి ఇంటిని సందర్శించి, వాళ్ల పరిధిలోని గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు తదితర 16 రకాల పశువులు, జీవాల సంఖ్య లెక్కించి, యాప్లో నమోదు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28 వరకు జరిగే ఈ పశుగణన కార్యక్రమం కొరకు 294 ఎన్యుమరేటర్లు, 59 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. గణనకర్తలకు (ఎన్యుమరేట్లకు) ప్రజలు సహకరించి కచ్చితమైన వివరాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.బి. రామ మోహనరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పల్లంవలసలో పిఎం జన్మన్ పక్కా ఇల్లులు శంకుస్థాపన

**నిర్ణిత వ్యవది లోనే పూర్తి చేయాలి ఎంపీడీఓ**



అనంతగిరి అక్టోబర్ 25 మనం న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి శుక్రవారం" పక్క ఇల్లు భూ సేకరణ, మేళ" నిర్వహించమని ఆదేశాలు జారీ చేసియున్నారు అందులో భాగంగ అనంతగిరి మండలం కాశీపట్నం గ్రామ పంచాయతీ పల్లంవలస గ్రామంలో పీఎం జన్మన్ 2023-24 సంవత్సరానికి సంబంధించి 13పక్కఇల్లులు మంజూరు కాగా స్థలం సేకరణ చేసి శంకుస్థాపన జరిగిందని,ఎంపీడీఓ ఏవివి కుమార్ తెలిపారు.పక్కఇల్లు అంచనా విలువ రూ.2,39,000/బిఉందని నిర్ణీత కాల వ్యవధిలో నిర్మించ వలసిందిగా లబ్ధిదారులకి గృహనిర్మాణశాఖకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఇ.ఓ పీఆర్డి గృహనిర్మాణశాఖ జే.ఇ స్థానిక ప్రజాప్రతినిధులు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకులను దారి మళ్లించే వారిపై నిఘా ఉంచాలి

## అవకతకలకు పాల్పడిన వారిపై 6ఏ కేసులు నమోదు చేయాలి
## పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించిన జేసీ కె. మయూర్ అశోక్



విశాఖపట్టణం, అక్టోబర్ 25 మనం న్యూస్ : రేషన్ దుకాణాల్లో, ఎం.ఎల్.ఎస్. (నిల్వ కేంద్రాలు) పాయింట్ల లో విస్తృత తనిఖీలు చేపట్టాలని అవకతవకలకు పాల్పడిన వారిపై 6ఏ కేసులు నమోదు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను, తనిఖీ సిబ్బందిని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. రేషన్ సరుకులు దుర్వినియోగం కాకుండా చూడాలని, దారి మళ్లించే వారిపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై క్రిమినల్ చర్యలకు ఉపక్రమించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం ఉదయం ఆయన పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, తనిఖీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. రేషన్ సరుకుల పంపిణీ, దుకాణాల నిర్వహ ణ, ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ అందజేత, తనిఖీలు, కేసుల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు.



క్షేత్రస్థాయిలో బినామీల పేర్లపై కొంతమంది దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, రేషన్ సరుకులు కూడా సమీపంలో ఉన్న హోల్ సేల్ దుకాణాలకు తరలిపోతున్నట్లు పలు పత్రికల్లో ప్రతికూల కథనాలు వస్తున్నాయని దీనిపై కింది స్థాయి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రేషన్ దుకాణాలు, ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని వాస్తవ పరిస్థితులపై నివేదిక అందించాలని ఆదేశించారు. హోల్ సేల్ దుకాణాలపై బృందాలుగా వెళ్లి దాడులు చేయాలని సూచించారు. రాత్రి పూట కూడా తనిఖీలు చేపట్టాలని, ఎక్కడైనా తప్పు జరిగినట్లు గుర్తిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలని సంబంధిత అధికారులకు చెప్పారు. రబ్బర్ స్టాంపుల వినియోగంలో కూడా అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని దీనిపై కూడా దృష్టి సారించాలన్నారు. పక్కాగా తూనికలు చేపట్టిన తర్వాత మాత్రమే గోదాముల నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్లకు సరుకులు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎండీయూ వాహనాలు ఉదయం 7.00 గంటల నుంచే ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఇంటింటికీ వెళ్లి బియ్యంతో పాటు మిగిలిన సరుకులు కూడా పక్కాగా అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డీఎం శ్రీలత, జిల్లా సహాయక పౌర సరఫరాల అధికారి కల్యాణి, ఇతర ఏఎస్వోలు, సీనియర్ తనిఖీ అధికారులు, జూనియర్ తనిఖీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీలలో శ్రమదానం

## శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపీడీవో, ఏఓ, ప్రజా ప్రతినిధులు

ముంచంగిపుట్టు అక్టోబరు 25(మనం న్యూస్): మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా పరిసరాలు శుభ్రం చేశారు.కలెక్టర్ పిలుపుమేరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయ ఆవరణలు,పబ్లిక్ స్థలాలలో చెత్త, వ్యర్ధలను తొలగించి పరిశుభ్రం చేశారు.మండల ఎంపీడీవో శ్రీ సాయి హర్ష కించాయిపుట్టు పంచాయతీలో అధికారులతో కలిసి శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీ సాయి హర్ష మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మండల అభివృద్ధి కార్యాలయం, సచివాలయం పరిసర ప్రాంతాలో రోడ్లను ఊడ్చి శుభ్రపరిచారన్నారు. మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛంద శ్రమదానం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బంగారుమెట్ట పంచాయతీలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి శ్రమదానం కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. జోలపుట్టు పంచాయతీ, బొంగ్రుగూడ గ్రామంలో సర్పంచ్ నీలకంఠం అధ్యక్షతన ఎంపిటిసి కమల, వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. మాకవరం పంచాయతీలో సర్పంచ్ గంగాధర్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు కలిసి శ్రమదానం చేశారు. వనుగుమ్మ పంచాయతీలో వైస్ ఎంపీపీ భాగ్యవతి ఆధ్వర్యంలో శ్రమధానం కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు తరలివచ్చారు.

# కేంద్ర హోంశాఖ సంప్రదింపులు కమిటీ సభ్యులుగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో అక్టోబర్ 25 మనం న్యూస్: వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల సంప్రదింపుల కమిటీల్లో రాష్ట్రానికి చెందిన పలువురు ఎంపీలకు చోటు లభించిన నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సంప్రదింపులు కమిటీ సభ్యులు గా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ నియమితులయ్యారు. కేంద్ర హోం శాఖ సంప్రదింపుల కమిటీకి చైర్మన్గా అమిత్ షా వ్యవహరించనున్నారు.

ఈ కమిటీలో సహాయ మంత్రులు తో పాటు 15 మంది లోక్సభ, మరియు 13మంది రాజ్యసభ, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు గా ఉంటారు అని కేంద్రం నుండి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై



సీ.ఎం రమేష్ స్పందిస్తూ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో కీలకమైన రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ,ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా, ఇప్పుడు హోం శాఖ సంప్రదింపులో కమిటీలో సభ్యునిగా తనను నియమించినందుకుగాను ప్రధాని నరేంద్ర మోడీ కి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తనను నమ్మి గురుతరమైన బాధ్యతలు అప్పగిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.

# తెలుగు సినీపరిశ్రమ రాష్ట్రానికి తరలి రావలనే ప్రకటనపై డా.కంచర్ల హర్షం

విశాఖపట్నం, అక్టోబర్ 25 మనం న్యూస్: తెలుగు సినీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ కి తరలి రావాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిర్మాత డా. కంచర్ల అచ్యుతరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రానికి సినీ పరిశ్రమ రావడం, ఇక్కడి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లోని సినిమాల నిర్మాణాలు జరగడం వలన రాష్ట్రంలోని కళాకారులకు, సినీ పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులకు ఉపాది అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. ఇటీవలే కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా సినీ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తనకి హామీ ఇచ్చిన అంశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతేకాకుండా పర్యటక శాఖ మంత్రి రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల పేర్లను యధావిధిగా సినిమాల్లో చూపించడం ద్వారా మంచి ప్రచారం జరుగుతుందనే విషయాన్ని ప్రస్తావించడం కూడా శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలను ప్రమోషన్ చేయడానికి తమ సినిమాల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని కూడా కంచర్ల



ఈ సందర్భంగా మీడియా ద్వారా స్పష్టం చేశారు. రాష్ట్రానికి సినీ పరిశ్రమ రావడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఏర్పాటు అయ్యే అవకాశం వుంటుందన్నారు. తద్వారా రాష్ట్రంలోని సినీ నిర్మాతలు సినిమాలు నిర్మించుకోవడానికి మరో రాష్ట్రానికి వెళ్లే ఇబ్బందులు కూడా తప్పుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖజిల్లాలోని చాలా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని.. అన్నింటిని ప్రత్యేక కోణంలో తమ సినిమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేపడతామని స్పష్టం చేశారు. మంచి వాతారణంలో రాష్ట్రానికి సినీ పరిశ్రమ తరలిరావాలని ఆయన ప్రకటన చేయడంతోపాటు, దానికి సంబంధించిన ఇతరత్రా కార్యాలయ తరలింపు విషయంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కూటమి ప్రభుత్వంలో సినీ పరిశ్రమకి మంచిరోజులు వస్తాయనే నమ్మకం మంత్రి ప్రకటనతో మరింత బలం చేకూరిందని కంచర్ల అచ్యుతరావు స్పష్టం చేశారు.

# రవికిరణ్ మృతికి కారకుడైన అరుకు ఏపిఆర్ వైస్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

**10లక్షల రూ ఎక్స్‌గ్రెసియ ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలి**

**ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు( సర్పంచ్) కొర్రా. త్రినాధ్ డిమాండ్**





ముంచంగిపుట్టు అక్టోబర్ 25 (మనం న్యూస్): అరుకు ఏపీఆర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బడ్నాయక్ రవి కిరణ్ మృతికి కారణమైన వైస్ ప్రిన్సిపల్ ను కఠిన చర్యలు తీసుకొని మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కొర్ర త్రినాథ్ శుక్రవారం డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ పొలిపుట్ గ్రామస్థులు బోడ్నాయక్. ఈశ్వర్ నిలమ్మ దంపతుల కుమారుడు రవికిరణ్ అరుకు ఏపీఆర్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్నాడు గత వారం రోజుల క్రితం అకారణంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్ పై భౌతిక దాడి చేశారని, తల శరీరం పై గట్టిగా కౌకు దెబ్బలు తగలడంతో సృహతపి పడిపోవడంతో దానితో విషయం తెలుసుకొన్న తల్లి తండ్రుల పాఠశాలకు వెళ్లి గట్టిగా నిలదీయగా అరుకులో వైద్యం అందించి కొన్ని రోజుల పాటు ఇంటికి పంపించారని,అయిన ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో విశాఖ కేజీహెచ్ లో చేర్చారు.ఆరోగ్యం విషమించి ఈ రోజు మరణించారు,బాగా చదువుతున్న కుమారుడు మరణించడంతో తల్లి తండ్రుల తల్లడిల్లి పోతున్నారు.అందుకు కారణమైన వైస్ ప్రిన్సిపాల్ ను కఠినంగా శిక్షించాలని,విద్యార్థి తల్లి తండ్రులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని,10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు,లేదంటే విద్యార్థి తల్లితండ్రులు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.



## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసిపి మాజీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్

ముంచంగిపుట్టు అక్టోబర్ 25 (మనం న్యూస్) : అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు వైసిపి మాజీ మండల అధ్యక్షులు దారేలా ఎంపీటీసీ పాంగి మలికర్జున్ శుక్రవారం విజయవాడలో ఏపీ సి సి చీఫ్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు పాంగి మల్లికార్జున్ ముంచంగిపుట్టు వైసిపి మండల అధ్యక్షులుగా ఉన్నప్పటికీ కొందరు వైసిపి నాయకులు పాంగి మల్లికార్జున్ ను పక్కనపెట్టి మండలంలో జరుగుతున్న కార్యక్రమాలు చేపట్టుతుండడంతో ఆయన తీవ్ర అసంతృప్తికి లోనై అప్పట్లో మండల అధ్యక్షుని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మండల అధ్యక్ష పదవికి రాజీనామా అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు, అరకు ఎమ్మెల్యే టికెట్ సైతం ఆశించినట్టు పుకార్లు గట్టిగానే వినిపించాయి. అయితే ఎన్నికల అనంతరం కొంతకాలం ఆయన మౌనం వహించి శుక్రవారం షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పాంగి మల్లికార్జున్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, పార్టీ ఎటువంటి బాధ్యతలు తనకు అప్పగించిన తను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ప్రతిరోజు అయోడిన్‌తో కూడిన ఉప్పు ఒక స్పూన్ వాడాలి

**ప్రపంచ అయోడిన్ దినోత్సవ వారోత్సవాలు**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.పి.జగదీశ్వర రావు**

విశాఖపట్నం, అక్టోబర్ 25 మనం న్యూస్: అయోడిన్ లోప రుగ్మతలు నివారణ దినోత్సవం 2024 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు, జిల్లా ప్రోగ్రాం అధికారులు ఈ నెల 21 వ తేదిన ప్రపంచ అయోడిన్ దినోత్సవ వారోత్సవాలు ఈనెల 21 నుంచి 27 వరక వారోత్సవములో భాగంగా విశాఖపట్నం జిల్లాలో ప్రతీ స్కూల్ నందు మంచి ఆరోగ్యం కొరకు రోజుకు ఒక స్పూన్ కంటే ఎక్కువగా అయోడిన్ ఉప్పు వాడరాదని తెలియచేసారు. అయోడిన్ లోప ఋగ్మతుల నివారణ దినోత్సవం సందర్భంగా డా.విశ్వనాధం గారు వాంబే కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో గల సునీల్ శర్మ కోలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లల్లో అవగాహన కల్పించారు. తదుపరి జిల్లా అధికారులు అయోడైజ్డ్ ఉప్పు యొక్క ఉపయోగాలు వివరించారు. అయోడిన్ మన శరీరానికి కావలసిన ఒక సూక్ష్మ పోషకం, అయోడిన్ లోప రుగ్మతల నివారణకు అయోడైజ్డ్ ఉప్పు నే వాడండి. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల అయోడిన్ ఉప్పునే వాడండి మీరు తినే ఆహారంలో అయోడిన్ లోపం ఉన్నట్లు ఐతే గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం, మృత శిశు జననాల, నెలలు నిండకుండా ప్రసవం మరియు జన్మించిన పిల్లలలో పుట్టుకతో లోపాలు సంభవించవచ్చు. మనం తినే ఆహారంలో అయోడిన్ లోపిస్తే పిల్లలలో మరగుజ్జుతనం, బుద్ధి మాంద్యం, చెవుడు, మూగ వంటి వైకల్యములు సంభవిస్తాయి. వీటిని నివారించడానికి అయోడిన్ ఉప్పునే వాడండి. అయోడిన్ లోపం వాళ్ళ థైరాయిడ్ గ్రంధి పెరిగి గొంతు వద్ద వాపు ఏర్పడుతుంది. దీనినే "గాయిటర్" అంటారు. అందుకే ఎప్పుడూ అయోడిన్ గల ఉప్పునే వాడండి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎన్.వి.సమత, ఇతర ప్రోగ్రాం అధికారులు, మరియు వాంబే కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.సుస్మిత, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు నాగభూషణం, ఎం పి హెచ్ ఈ ఓ పాల్గొన్నారు.




## నేడు గంటా చేతులమీదుగా టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

భీమునిపట్నం, అక్టోబర్ 25, మనం న్యూస్: భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమిలి పార్టీ కార్యాలయం ప్రారంభిస్తారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు తెలియచేసారు. తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు పిలుపునిచ్చే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్ లు అందరు పాల్గొనాలని ఒక ప్రకటన లో ఆయన కోరారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభం



భీమునిపట్నం, అక్టోబర్ 25, మనం న్యూస్: కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులను ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా 10వ తరగతి చదివిన పేద విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ కోచింగ్ 9వ బ్యాచ్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ బ్యాచ్ లో 40 మంది విద్యార్థినులు చేరడం జరిగిందని, ఈ శిక్షణా తరగతుల్లో కంప్యూటర్ ఫండమెంటల్స్, ఎం ఎస్ ఆఫీస్ , వర్డ్, పవర్ పాయింట్, ఇంటర్నెట్ కాన్సెప్ట్ తదితర కంప్యూటర్ కోర్సులు ఉంటాయని, ఆసక్తి గల విద్యార్థినులు 9643222666 గల ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరని శ్రీరామ్ తెలియచేసారు.

## అవంతి ఫార్మా కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

భీమునిపట్నం, అక్టోబర్ 25, మనం న్యూస్: అవంతి ఫార్మా కళాశాల ఆధ్వర్యంలో రేఖవాని పాలెం పంచాయతీ లో శుక్రవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఎముకల సంబంధిత వైద్యసేవలు, దంత చికిత్సలు, కంటి పరీక్షలు నిర్వహించగా సుమారు 200 మంది రోగులు వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రన్సిపాల్ ప్రొఫెసర్ డా. యమ్.బి.వి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. ఉమాశంకర్, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త రుషి, పంచాయతీ సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ గాయత్రి, ఫార్మశి విద్యార్డులు పాల్గొన్నారు. వైద్య శిభిరం విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ప్రిన్సిపాల్ రాజు ధన్యవాదములు తెలియచేసారు.





# విశాఖ డైరీ తగ్గించిన ఆవుపాలను వెంటనే పునరుద్ధరించాలి

**ఆంధ్రప్రదేశ్ పాల రైతుల సంఘం**

**ఈనెల 29న మహా ధర్నా**

కే కోటపాడు అక్టోబర్ 25 మనం న్యూస్: ఆవు పాలు తగ్గింపునకు వ్యతిరేకంగా ఈనెల 29 తేదీన విశాఖ డైరీ నాతయ్యపాలెం వద్ద ఆంధ్రప్రదేశ్ పాల రైతుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నారు ఈ మహా ధర్నాలో పాల్గొనాలని పాల రైతుల సంఘం నాయకులు గండి నాయిన బాబు, పెనుగంటి నాయుడు బాబు కోరారు లంకవాని పాలెం, పింద్రంగి ,దిక్కులగ్రహారం గవరపాలెం కురువాడ గ్రామాలలో రైతులతో గ్రూపు సమావేశ ఏర్పాటు చేసి కరపత్రాలు పంచడం జరిగింది. విశాఖ డైరీ తగ్గించిన ఆవుపాలను వెంటనే పెంచాలి డైరీకి వచ్చిన లాభాలను డైరీ యాజమాన్యం ప్రతి సంవత్సరం వందలాది కోట్ల రూపాయలు వివిధ రూపాలలో అవినీతి అక్రమాలు చేసి కాజేస్తున్నారు నష్టాలు డైరీకి చూపిస్తున్నారు విశాఖ డైరీ అభివృద్ధి సంధి లాభాలతో అనేక అనుబంధ రంగాలు స్థాపించడానికి కీలకమైన పాల రైతులకు గిట్టుబాటు ధర లేదు వచ్చిన లాభాలలో వాటా రైతులకు ఇవ్వడం లేదు గత రెండు సంవత్సరాలుగా రైతులకు బొనస్సులు ఇవ్వడం లేదు 250 కోట్లు రైతులు యొక్క మూలధనం పై వచ్చే లాభాలను పాల రైతులకు ఇవ్వాలి అది ఇవ్వకుండా యాజమాన్యం దాటవేస్తుంది పాల కేంద్రాలలో సిబ్బందికి కనీస వేతనం ఇవ్వడం లేదు సంఘాల ఆర్థిక పరిపుష్టికి న్యాయంగా ఇవ్వవలసినవి ఇవ్వకుండా యాజమాన్యం దోచుకుంటుంది అని గండి నాయన బాబు తెలియజేయడం జరిగింది రైతులందరూ ఈ మహా ధర్నాకు వచ్చి జయప్రదం చేస్తారని కోరారు.

# జడ్పీ నిధులతో జోలపుట్టులో నూతన బోరు

ముంచంగిపుట్టు అక్టోబర్ 25 (మనం న్యూస్): మండలంలో జోలపుట్టు పంచాయతీ కేంద్రంలో స్థానిక అయ్యప్ప గుడి వద్ద భక్తుల కోరిక మేరకు శుక్రవారం స్థానిక సర్పంచ్ దొర నీలకంఠం నూతన బోర్ కు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. స్థానిక అయ్యప్ప గుడి వద్ద బోరు లేక భక్తులు ఇబ్బందులు పడుతుండడంతో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆమె స్పందించి కొంత నిధులు కేటాయించగా శుక్రవారం నూతన బోర్ పనులను ప్రారంభించారు. జోలపుట్టు అయ్యప్ప గుడి ప్రాంగణంలో నూతన బోరు వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తో పాటు వైసిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైసీపీ సీనియర్ నాయకులు జెవివిఎన్ మూర్తి, తిరుపతిరావు, భగత్ రాం, మనీ, జగదీష్, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆలయం సమీపంలో మద్యం షాపులను తొలగించాలి

**చింతూరు గ్రామ ప్రజల ఆందోళన**
**సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ను తుంగలో తొక్కిన చింతూరు మద్యం శాఖ అధికారులు**



చింతూరు, మనం న్యూస్ అక్టోబర్ 25: చింతూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం సమీపంలో ఇప్పటికే రెండు మద్యం దుకాణాలు ఉండగా కొత్తగా మరొక వైన్ షాప్ ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, గ్రామ ప్రజలందరూ ఈ నిర్ణయాని కి విస్మయాన్ని వ్యక్తం చేశారు. చుట్టూ నివాస గృహాలు పక్కనే లక్ష్మీ గణపతి ఆలయం కూత వేటు దూరంలోనే విద్యాలయం ఎటు చూసినా సాంప్రదాయ ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఉండే ఈ ప్రాంతంలో మందు బాబులకు నిలయంగా మారుస్తాము అంటే సహించం అంటూ హిందూ వాదులు సహా పలు సంఘాలు పేర్కొన్నాయి. ఆలయం సమీపంలో ఈ మద్యం దుకాణాలు ఏర్పాటు గ్రామ ప్రజల ఆత్మగౌరవాన్ని, గ్రామ సంస్కృతిని దెబ్బతీస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామస్తులు అందరూ కలిసి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం ఎదురుగా ప్రధాన రహదారిపై రాస్తారోకు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. చింతూరు గ్రామ పెద్దలు బిజెపి మండలాధ్యక్షుడు డి వి ఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించకుండానే మద్యం షాపులు నెలకొల్పటం చట్టరీత్యా నేరమని, 210,211 జీవోలకు విరుద్ధంగా అధికారులు నిర్ణయాలు తీసుకున్న వారిపై ఉన్నతాధికారులు చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ను కూడా పట్టించుకోకపోవడం దురదృష్టంకరం అని దీనిపై అల్లూరి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి

గ్రామం మధ్యలో ఉన్న మద్యం దుకాణాలు ఊరి బయట నెలకొల్పేలా చూడాలని ,లేకుంటే ఈ మద్యం దుకాణాలు గ్రామంలోని శాంతి, ఆనంద వాతావరణం దెబ్బతీస్తాయని, ప్రజల జీవితాలపై పెను ప్రభావాన్ని చూపిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రధాన రహదారికి 10 మీటర్ల దూరం కూడా లేకపోవడం వల్ల వాహనాలు నిలిపే స్థలం కూడా లేక పోవటం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని, మద్యం అతిగా తాగిన వ్యక్తుల వల్ల ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు.

కొద్ది రోజుల్లోనే కార్తీక మాసం ప్రారంభ సమయాన చింతూరు భక్తజనం అయ్యప్ప మాలలతో హరిహరాదుల ను పూజించే ఈ పుణ్యస్థలిలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని అయ్యప్ప మాలధరించినస్వాములు తెలియజేశారు ఇప్పటికైనా ప్రజా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, ఈ అంశంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ,అయ్యప్ప స్వాములు, జనసేన సీనియర్ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ప్రజల ఆందోళన నేపథ్యంలో ఎక్సైజ్ సీఐ వివరణ

ప్రజల ఆందోళన నేపథ్యంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ స్పందించి, ఆలయం పక్కన పెడతామని భావిస్తున్న కొత్త వైన్ షాప్ ను నిరాకరిస్తామని తెలియజేశారు. కొందరు ఆలయానికి 90 మీటర్ల పరిధిలో ఇప్పటికే ఉన్న ఇతర రెండు వైన్ షాపులపై ప్రశ్నించగా, దీనిపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి

**గడువు ముగియడంతో పాత కమిటీ నాయకత్వం చెల్లదు**
**నవంబర్ 15న శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు**
**రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పండుగ నిర్వహిస్తాం**
**విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం**

విశాఖపట్నం, అక్టోబర్ 25 మనం న్యూస్: విశాఖపట్నం బీచ్ రోడ్లో వేంచేసి ఉన్న గోకుల్ పార్కులో శ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలను నవంబర్ 15న నిర్వహిస్తామనీ విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం పెద్దలు తెలిపారు. పాలు, పెరుగు, యదు మేళా తదితర అంశాలతో పండుగ నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. ఎంవిపి కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యులు మాట్లాడారు. నాలుగేళ్లుగా ఒకే కమిటీ ఉండడంతో సభ్యులు అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. మూడేళ్ల పదవీకాలం తర్వాత యాదవ సంక్షేమ సంఘం ఎన్నికలు జరపాల్సిన బాధ్యత పెద్దలకు ఉందన్నారు. ఎన్నికలు జరిగే వరకు యాదవ సంక్షేమ సంఘానికి అధ్యక్ష కార్యదర్శులు వంటి ఎటువంటి పదవులు ఎవరిని పరిగణలోకి తీసుకోరాదని సభ్యులు తెలిపారు. నూతనంగా సంఘం ఎన్నికలు జరిపి ఎవరు ఎన్నికైన వారిని గౌరవించుకుంటామని అన్నారు. విశాఖ నగరం తో పాటు జిల్లాలోని యాదవులంతా సహకరించాలని సభ్యులు కోరారు. రిజిస్టర్డ్ సంఘమైన విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం నాలుగు దశాబ్దాలుగా గత నగర మేయర్ రాజానమణి, ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి, అక్కరమాని విజయనిర్మల, నగర మేయర్ గొలగాని వెంకటలక్ష్మి వంటి నాయకులు పార్టీలకతీతంగా కుల సంఘానికి విశేష సేవలు అందించారు అని అన్నారు. లోపాయికారిగా తామే నాయకులుగా చెప్పుకుంటున్న కొందరు మాటలు చెల్లవన్నారు. వచ్చే నెల 15న గోకుల్ పార్క్ వద్ద జరగబోయే పండుగ సంబరానికి యాదవ కులస్తులు అంతా పాల్గొని అన్ని విధాల సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో యడ్ల గోపాల్ ((సుమన్), గుమ్మడి నరసింగరావు, ప్రసాదుల భాగ్యానంద్, కొరయ్య అప్పారావు, ముప్వల సత్యనారాయణ, సర్వసిద్ధి వెంకటరమణ, చందక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు వేల మెట్రిక్ టన్నుల కాఫీ కొనుగోలు లక్ష్యం

**కాఫీ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి అండ**
**అరబికా పార్చిమెంటు కాఫీ కిలో ధర రూ.285లు**
**చెర్రీ రూ.150లు, రొబస్టా రూ.80లు, కాఫీ పళ్లు రూ.44 లు**
**ఐటిడి ఏ పి. ఓ . వి. అభిషేక్ దిశా నిర్దేశం**




విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో పాడేరు అక్టోబరు 25 మనం న్యూస్: 2024-25 ఆర్థిక సంవత్సరంలో చింతపల్లి మాక్స్ సంస్థ ద్వారా 2000 వేల టన్నుల కాఫీ పండ్లను కొనుగోలు చేయడానికి లక్ష్యగా నిర్దేశించామని ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్ స్పష్టం చేసారు. ప్రతీ మండలానికి నిర్దేశించిన మేరకు కాఫీ పళ్లను సేకరించాలని కాఫీ సిబ్బందికి దిశా నిర్దేం చేసారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో కాఫీ అధికారులు, జిసిసి అధికారులు, కాఫీ లైజాన్ వర్కర్లతో కాఫీ సేకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో కాఫీని మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్రముఖ్య మత్రి అండగా ఉంటామని చెప్పారని అన్నారు. పూర్తిగా పండిన కాఫీ పళ్లను మాత్రమే రైతులు సేకరించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. బాగా పండిన కాఫీ పళ్లను మాత్రమే స్వీకరిస్తామని, నాణ్యతలు లోపిస్తే తిరిగి వెనక్కి పంపిస్తామన్నారు. మాక్స్ సంస్థ రైతుల సంక్షేమానికి పని చేస్తోందన్నారు. సంస్థకు నష్టం వాటిల్లితే ఉపేక్షించనని చెప్పారు. నూరు శాతం లక్ష్యాలను సాధించిన సిబ్బందికి ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. 85 శాతానికి తక్కువగా కాఫీ పళ్లను సేకరించిన సిబ్బంది నుండి రికవరీ చేస్తామన్నారు. గిరిజన కాఫీని కొనుగోలు చేయడానికి పేర్కొన్నారు. టాటా, ఐటిసి వంటి సంస్థలు ముందుకు వస్తున్నాయని

జిసిసి ద్వారా అరబికా పార్చిమెంట్ కాఫీని రూ.285 లకు, అరబికా చెర్రీ రూ.150లు, రొబస్టా ను రూ.80లు కొనుగోలు చేస్తారని అన్నారు. ఐటిడి ఏ నుండి కాఫీ పళు రూ. 44 లకు కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం రైతులకు బోనస్ చెల్లిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జి.మాడుగుల, జి.కె వీధి పల్పింగ్ యూనిట్ల నిర్మాణానికి ఆర్టికల్ 275 కింద రూ.7 కోట్లు నిధులు మంజూరు చేయడానికి సూత్ర ప్రాయంగా అంగీకరించిందన్నారు. అంచెలంచెలగా ప్రతీ మండలంలో ఒక యూనిట్ నెలకొల్పడానిక జిసిసి ప్రణాళికలు తయారు చేస్తోందన్నారు.

అనంతగిరి 50 టన్నుల కాఫీ పళ్లు, అరకు వ్యాలీ 120, డుంబ్రిగుడ 120, హుకుంపేట 120, పెదబయలు 120, ముంచంగిపుట్టు 100, పాడేరు 250, జి.మాడుగుల 350, చింతపల్లి 400, 2.5. 5 250 టన్నులు,కొయ్యూరు మండలానికి 40 టన్నులు కాఫీ పళ్లు సేకరణ లక్ష్యంగా నిర్దేశించామని చెప్పారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. కాఫీ పళు సరఫరా, సేకరణలో సమస్యలుంటే కాల్ సెంటర్కు సమాచారం అందించాలని చెప్పారు. ఐటిడి ఏ కాల్ సెంటర్ 08935250833, జిసిసి కాల్ సెంటర్ నెంబరు 7013070990 ఫోన్ నంబర్లకుఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు ఉప సంచాలకులు సామల రమేష్, ఐటిడి ఏ కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, జిసిసి డి. ఎంలు సింహచలం, దేవరాజ్, కాఫీ విస్తరణాధికారులు అప్పలనాయుడు, శ్రీరామ్మూర్తి, జిసిసి మేనేజర్లు, హార్టీ కల్చర్ కన్సల్టెంట్లు, పీల్డు కన్సల్టెంట్లు, లైజాన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మందు గుండు సామగ్రి అమ్మకం దుకాణదారుల హల్చల్

**కొమ్ముకాస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు**
**విస్తుపోతున్న మండల ప్రజానీకం**



కే కోటపాడు అక్టోబర్ 24 ( మనం న్యూస్ ): దీపావళి వచ్చిందంటే అక్రమ మందు గుండు సామగ్రి దుకాణదారుల ఆగడాలకు అంతులేదని చెప్పాలి. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా మందుగుండు దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాడుతున్నారు అనుటలో అతిశయోక్తి లేదు అని చెప్పాలి. జన సమూహాల మధ్యలో దుకాణాలు ఏర్పాటు చేయడము, అధిక ధరలకు మందు గుండు సామగ్రిని విక్రయించడము, ఫైర్ నిబంధనలను పాటించకుండా బహిరంగంగా నిబంధనలకు నీళు వదులుతున్నారు. కె.కోటపాడు, ఎ . కోడూరు, కె.సంతపాలెం, ఆనందపురం, చౌడువాడ మొదలగు గ్రామాల్లో దీపావళి వారం రోజులు ఉండనగానే దీపావళి మందు గుండు సామగ్రి దుకాణదారులు గ్రామాల్లో హల్చల్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారంటే ప్రజల్లో పలురకాల అపోహలు కలుగుతున్నాయి. ఇప్పటికైనా నిబంధనల ప్రకారం మందుగుండు సామాగ్రి షాపులకు అనుమతి ఇచ్చి ప్రజల ప్రణాలను కాపాడాలని గ్రామాల్లో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీరందరికీ తెలుగుదేశం పార్టీ నాయకుడు అండదండలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

## ఐటీ సెజ్ పోలీసు సబ్- కంట్రోల్ ప్రారంభించిన సిపి శంఖబ్రత బాగ్చి




మధురవాడ అక్టోబర్ 25 మనం న్యూస్ : ఋషికొండ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద పెన్నన్ట్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ పోలీసు సబ్- కంట్రోల్ గదిని నగర సిపి శంఖబ్రత బాగ్చి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 24/7 పోలీసు పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని మరింత సమర్ధవంతముగా రక్షణ కల్పించడం కొరకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి ఫుటేజ్ కనీసం 30 రోజుల బ్యాకప్ ఉండాలనీ జి వి ఎం సి జోనల్ కమిషనర్ కి తెలిపామని, లైటింగ్ ఎక్కడెక్కడ తక్కువ ఉందో అక్కడ లైటింగ్ పెంచుతామని, పొదలు తొలగించి మారుమూల ప్రాంతాలను విశాలంగా కనిపించేలా చేయడం జరుగుతుందనీ, పోలీసు ఫోర్సు తో పెట్రోలింగ్ తో పాటూ పై మూడు అంశాలు ఏర్పాటు తో ఐటీ సెజ్ ప్రాంతం పూర్తి రక్షణ వలయంలో ఉంటుందన్నారు.త్వరలో ఇన్ఫోసిస్ సంస్థ రాబోతుందని, అదే విధముగా విశాఖ నగరానికి మరిన్ని సంస్థలు వస్తాయని మా నమ్మకమని, అందుకు తగ్గా భద్రతను ఐటీ ఉద్యోగులకు, ప్రజలకు కల్పించడం మా కర్తవ్యమని తెలిపారు.



## సీఎం సహాయ నిధికి జేఎన్టీయూ, జీవి సిబ్బంది రూ .1,03,998 విరాళం

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, విజయనగరం అక్టోబర్ 25 మనం న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం జేఎన్టీయూ గురజాడ, విజయనగరం అధ్యాపకులు సిబ్బంది తమ ఒకరోజు వేతనం రూ.1,03,998 లు విరాళంగా అందజేశారు ఈ మేరకు చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయసుమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే.గంగరాజు తదితరులు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అందించారు. జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచండి

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, విజయనగరం, అక్టోబర్ 25 మనం న్యూస్: ఇటీవల జిల్లాలో సైబర్ క్రైమ్ సీఐగా బాధ్యత తీసుకున్న యల్ అప్పల నాయుడు ఈరోజు విజయనగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగాయని వాటిని నిరోధించేందుకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో ఫోన్ కాల్స్ ద్వారా అనేకమంది నేరాలకు పాల్పడుతూ ప్రజల్ని ఆర్థికంగా ఇబ్బందులు పాలు చేసేవారి సంఖ్య పెరిగిందని, అటువంటి నేరాల పట్ల సామాన్య ప్రజలలో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టాలని, ఈ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రచార కార్యక్రమాలను పెంచాలని మంత్రి సూచించారు. మంత్రి ఆదేశాల పట్ల సిఐ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రజలకు అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు.



# మధురవాడ ట్రాఫిక్ సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించిన నగర సిపి

మధురవాడ అక్టోబర్ 25 మనం న్యూస్ : పి.ఎం పాలెం పోలీసు స్టేషన్ పరిధిలో గల కార్ షెడ్ జంక్షన్, డీ–మార్ట్ జంక్షన్, సర్వీస్ రోడ్డు ప్రాంతాలను శుక్రవారం నాడు నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పరిశీలించారు.పి.ఎం పాలెం ప్రాంతములో ట్రాఫిక్ సమస్యలు ఉన్నట్లు సిపి ఇచ్చిన 7995095799 నంబరు ద్వారా వచ్చిన సమాచారం మేరకు సిపి కార్ షెడ్ జంక్షన్, డీ–మార్ట్ జంక్షన్, సర్వీస్ రోడ్డు ప్రాంతాలను సిపి స్వయముగా పరిశీలించి, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో అదనంగా పోలీసులను కేటాయించమని తెలిపారు.



ట్రాఫిక్ సమస్యల పరిష్కారం నిమిత్తం తగు ఆదేశాలు జారీచేశారు.ఈ పరిశీలినలో ట్రాఫిక్ ఏడిసిపి ప్రవీణ్ కుమార్, నార్త్ జోన్ ఎసిపి ఎస్. అప్పలరాజు, పీఎం పాలెం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సీఐ లు గేదెల బాల కృష్ణ, నల్లి సాయి, ట్రాఫిక్ ఎస్ఐ జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బోటింగ్ పాయింట్ కార్యకలాపాలపై అవగాహన

**సబ్ కలెక్టర్ కల్పశ్రీ**




దేవపట్నం అక్టోబర్ 25 (మనం న్యూస్): గోదావరి నదిలో బోటింగ్ పాయింట్ నందు సబ్ కలెక్టర్ కల్ప శ్రీ గోదావరి నదిలో బోటింగ్ కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాతావరణం అనుకూలిస్తే రేపటి నుండి పాపికొండల విహారయాత్ర నిర్వహిస్తారు లాంచీ మీద దేవీపట్నం వరకు వెళ్లి వచ్చారు పాపికొండల విహారయాత్రలో పాటించవలసిన జాగ్రత్తలను తగు చూసినాలను సిబ్బందికి మరియు యాజమాన్యానికి సంబంధించిన శాఖ వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ పోలీస్ శాఖ అటవీ శాఖ అగ్నిమాపక శాఖ మొదలగు శాఖ వారు పాల్గొన్నారు.

అదేవిధంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు రెండు మూడు రోజుల నుండి మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారి దేవస్థానం నందు గోదావరి క్రమేపి పెరుగుతూ వస్తుంది.



# రద్దు అయిన పథకాలు పునరుద్ధరించండి

**మంత్రి డోలా కు విదసం వినతి**

విశాఖపట్నం అక్టోబర్ 25 మనం న్యూస్: గత ప్రభుత్వం రద్దు చేసిన 20 సంక్షేమ పథకాలను పునరుద్దరించి మూత పడిన ఎస్సి కార్పొరేషన్ తెరిపించి రుణాలు మంజూరు చేయాలని మంత్రి డోలా బాల వీరాంజనేయు స్వామికి విదస%శీ% ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు....

విశాఖ పర్యటనలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి బాల వీరాంజనేయులు స్వామిని విదసం నేతలు సర్క్యూట్ హౌస్ లో కలసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు...

విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు మంత్రికి సమస్యలు వివరిస్తూ శారదా పీఠం భూములు వెనక్కి తీసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు... అన్యాక్రాంతం ఆయిన ఎస్సీల అసైన్డ్ భూములు స్వాధీనానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుని ఫ్రీ హోల్డ్ అసైన్డ్ భూములు కొనుగోలులో జరిగిన అక్రమాలు సరిదిద్దాలని కోరామన్నారు .. గత ఐదేళ్లలో



ప్రభుత్వమే దళితుల పై అట్రాసిటీకి పాల్పడి ఎస్సీ ల మీద ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు , ఎమ్మెల్సీ అనంత బాబు కు మూడు నెలల కే బెయిలు ఇచ్చి కోడి కత్తి శ్రీనును ఐదేళ్లు జైల్లో పటిందని దళిత బాదితులందరికి న్యాయం చేయాలని , ఆంధ్ర యూనివర్శిటీ వైస్ఛాన్సలర్ గా అర్హుడైన దళితుడికి అవకాశం ఇవ్వాలని అడిగారు...ఎస్సి హాస్టల్లలో శిథిల భవనాలు పునర్నిమించి మౌలిక సదుపాయాలు కల్పించాలని సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరామన్నారు ఆహార నాణ్యత పెంచాలని తదితర అంశాలపై వినతి పత్రం ఇచ్చినట్టు వెంకటరావు తెలిపారు.. దీనిపై మంత్రి స్పందిస్తూ అసైన్డ్ భూములు అవకవతవకల పై రెవిన్యూ సదస్సుల్లో భాదితులు వివరాల అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అట్రాసిటీ కేసుల పై హోమ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక చర్యలు తీసుంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈతల పాక సుజాత, జాజి ఓంకార్, ఎల్లపు సంతోష్, యు ఎస్ రాజు, రవి సంతోష్, ఎల్లపు సంతోష్ , మూలంపాక అఖిల్ తదితరలు పాల్గొన్నారు.

# ఈనెల 27 వ తేదీన బీచ్ లో "విక్టరీ ఎట్ సి" స్తూపంపై లేజర్ షో నిర్వహణ

**అందరికీ ఆహ్వానం. ప్రజలందరూ తిలకించండి.**

**జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు**




విశాఖపట్నం అక్టోబర్ 25 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అక్టోబర్ 27 (ఆదివారం) సాయంత్రం 7 గంటల నుండి బీచ్ రోడ్డులో వైఎంసిఏ సమీపాన గల "విక్టరీ ఎట్ సీ" స్థూపముపై సౌండ్ మరియు లేజర్ ప్రదర్శన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజల వీక్షణ కొరకు నిర్వహించడం జరుగునని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలియజేశారు.

ఈ లేజర్ షోలో 1971 నౌకాదళం యుద్ధం మరియు విశాఖ నగరం యొక్క పాత్ర, యుద్ధ వీరుల సాహసాల తో పాటు దేశ చరిత్ర ను తెలిపే విధంగా అద్భుతమైన లేజర్ షో నిర్వహించడం జరుగునన్నారు. ఇప్పటికే సెప్టెంబర్ రెండవ తేదీన ట్రయల్ రన్ గా "విక్టరీ ఎట్ సి" స్తూపంపై ఈ లేజర్ షో ను ప్రదర్శించడం జరిగిందని, ఇకపై ప్రతి ఆదివారం ప్రజల వీక్షనార్థం ప్రదర్శించడం జరుగుతుందని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. అక్టోబర్ 27, 2024 ఆదివారం సాయంత్రం 7 గంటలకు బీచ్ రోడ్డులో వైఎంసిఏ సమీపానగల విక్టరీ ఎట్ సీ స్థూపం పై ఈ లేజర్ షో ను ప్రదర్శించడం జరుగునని కావున ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ప్రజలందరూ ఈ అద్భుతమైన ప్రదర్శనను తిలకించవలసినది గా జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తెలిపారని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.




# చింతూరులో ఫ్రైడే –డ్రైడే కార్యక్రమం

చింతూరు, మనంన్యూస్ అక్టోబర్ 25. చింతూరు గ్రామపంచాయతీ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టింది. ఇందులో భాగంగా ఎర్రంపేట రహదారి పై కనిపిస్తున్న అపరిశుభ్రతను తొలగించే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక యువకులు కలిసి భారీ కార్యక్రమం చేపట్టి,చెత్తను , పిచ్చి మొక్కలను, చిత్తు కాగితాలను, తొలగించి పరిసరాల పరిశుభ్రతకు పాటుపడ్డారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సెక్రట, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, ఇంటి ముందు చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయన మాటల్లో, పరిశుభ్రత కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు, మనం నివసించే ప్రదేశానికి కూడా అవసరమని తెలియజేశారు తద్వారా



ఆరోగ్యంతో పాటు ఆయుష్ కూడా పెరుగుతుంది అని తెలియజేశారు. చింతూరు ప్రజలు, తమ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆశించారు

# స్వంత అవసరాలకు ఇసుక ఎక్కడి నుండైనా
# ఎంతైనా తెచ్చుకోవచ్చు

**మార్చి 31 లోగా నిర్మించని ఇళ్ళు రద్దు**
**జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో పేర్కొన్న మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యా రాణి**
**ఉపాధి హామీ పనులన్నీ పంచాయతీల తీర్మానం తోనే జరగాలి - జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు**
**జిల్లాలో ఇసుక కొరత లేదు - జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్**
**గుర్ల డయేరియా మరణాలకు పరిహారం ఇవ్వాలని తీర్మానం**




విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో విజయనగరం, అక్టోబర్ 25 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను అందించడానికి కొత్త విధానాన్ని తీసుకువచ్చిందని, స్వంత అవసరాల కోసం ఇసుక ఎక్కడ నుండైనా, ఎంతైనా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా తీసుకు వెళ్ళే అవకాశాన్ని కల్పించినట్లు మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యా రాణి పేర్కొన్నారు. స్వంత అవసరాలకు తెచ్చుకునే వారి పై ఎలాంటి కేసు లు ఉండబోవని, లారీ ల ద్వారా వ్యాపారాలు చేసే వారిపై మాత్రమే కేసు లు పెట్టడం జరుగుతుందని స్పష్టం చేసారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో రాష్ట్ర సెర్ప్ , ఎం.ఎస్.ఎం.ఈ, శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర స్త్రీ శిశు అభివృద్ధి శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. హౌసింగ్ పై చర్చ లో భాగంగా ఉచిత ఇసుక పై సభ్యులు మాట్లాడుతూ ఇసుక దొరకడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. మంత్రులు స్పందిస్తూ ఇసుక పై ఎలాంటి సీనరేజి లేదని, రుసుం లేదని, ఎక్కడ ఇసుక అందుబాటులో ఉంటె అక్కడి నుండి తెచ్చుకోవచ్చని తెలిపారు. ఇసుక ఉచితమేనని, రవాణా ఖర్చులు లబ్దిదారులే భరించాలని మంత్రి స్పష్టం చేసారు. ప్రైవేటు భూముల్లో కూడా ఇసుకను తవ్వుకోవచ్చని అయితే మైన్స్ శాఖ అనుమతిని పొందవలసి ఉంటుందని పేర్కొన్నారు. వంతెనలు, రైల్వే ట్రాక్ ల వద్ద తవ్వితే నేరం అని, మిగిలిన ఎక్కడైనా గృహ అవసరాలకు ఇసుక ను తీసుకోవచ్చని తెలిపారు. నదులు, ఇసుక రీచ్ లు లేని ప్రాంతాల వారు ఇసుకను పొందడం కష్టంగా ఉందని, వారికి ప్రత్యామ్నాయాన్ని చూపాలని ఈ విషయం ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళి పరిష్కరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ కోరారు.

ఇసుక అంశం పై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో గత 4 నెలల్లో 92 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉండేదని, రోజుకు సుమారుగా వెయ్యి టన్నులను ఉచితంగా సరఫరా చేయడం జరిగిందని మెట్రిక్ టన్నుకు 605 రూపాయలు నిర్వహణా చార్జీలను మాత్రమే తీసుకోవడం జరిగిందని తెలిపారు. వంగర మండలం లో 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను తవ్వడం జరిగిందని, బొబ్బిలిలో స్టాక్ పాయింట్ ను పెట్టడం జరిగిందని తెలిపారు. తెర్లాం, సంతకవిటి లలో మరో రెండు రీచ్ లకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని ప్రస్తుతం జిల్లా అవసరాలకు ఇసుక సరిపోయేటంత ఉందని తెలిపారు.

## హౌసింగ్ :

హౌసింగ్ శాఖ చర్చ లో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 12 వేల గృహాలు ప్రారంభం కానివి ఉన్నాయని, వచ్చే మార్చి 31 లోగా ప్రారంభం కానివాటిని రద్దు చేయడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో అవగాహన కలిగించి గృహాలు కట్టుకునేలా లబ్దిదారులను చైతన్యం చేయాలనీ తెలిపారు. కొత్తవలస లో మంజూరైన స్థలాలను ఉత్తరాంధ్ర సుజల శ్రవంతి పథకం కోసం మంజూరైన వాటిని రద్దు చేసారని, వేరే చోట ఇచ్చినప్పటికీ నీటి సమస్య వలన నిర్మాణాలు చేపట్టలేకపోయారని జెడ్ పి టి సి సభ దృష్టికి తీసుకురాగా బోర్ వెల్స్ ను వేయించాలని మంత్రులు హౌసింగ్ పి.డి. కి సూచించారు. గృహాలకు పస్తుతం 1.8 లక్షలను ప్రభుత్వం అందిస్తోందని , దీనిన్ 2.5 లక్షలకు పెంచాలని తద్వారా ప్రతి ఒక్కరూ కట్టుకోడానికి తోడ్పడుతుందని జెడ్.పి.టి సి లు కోరారు. గరుగుబెల్లి మండలం గిజబ లో ఒకే స్థలాన్ని ఇద్దరికీ ఇవ్వడం జరిగిందని, ఈ అంశాలను పరిశీలించి పరిష్కరించాలని జెడ్.పి.టి.సి కోరారు.

## డి.ఆర్.డి.ఏ :

గ్రామ సంఘాల (వి.ఓ) అధ్యక్షులను కనీసం ఎలాంటి నోటీసు జారీ చేయకుండా 75 వి.ఓ లలో మార్చేసారని , ఆరోపణలు ఉంటె మార్చవచ్చని, కానీ ఎలాంటి ఆరోపణలు లేని వారిని సభ్యులకు కూడా తెలియకుండా మార్చేశారని , డి.ఆర్.డి.ఏ సమాధానం చెప్పాలని పలువురు జెడ్.పి.టి.సి లు సభ దృష్టికి తెచ్చారు. మంత్రి స్పందిస్తూ గ్రామ సంఘాల మార్పు పై శాఖ కు ఎలాంటి సంబంధం ఉండదని, 30 సంఘాల సభ్యులు కలసి అధ్యక్షుని ఎన్నుకుంటాయని, వారికీ నచ్చక పోతే వారే ఓటింగ్ ద్వారా మార్చుకుంటారని వివరించారు. గ్రామ సభల్లో తీర్మానం చేసి 51 శాతం మంది ఓటింగ్ ఎవరికీ ఉంటె వారే అధ్యక్షులుగా ఉంటారని, అలా జరగని వి.ఓ లు ఉంటె వాటి తీర్మానాలను పంపాలని డి.ఆర్.డి.ఏ పి.డి. కు సూచించారు.

## ఉపాధి హామీ :

ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టడానికి ఆగష్టు 23 న అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని, అయితే గ్రామ సభల ద్వారా ఆమోదం పొందిన పనులు కాకుండా కొన్ని చోట్ల వేరే పనులు చేస్తున్నారని పలువురు సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. గ్రామ సభల్లో ప్రయారిటీ చేయవలసిన పనులను పక్కన పెడుతున్నారని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ వెండర్ ద్వారా బిల్లులు చెల్లిస్తున్నారని, అలా కాకుండా గ్రామ పంచాయతీల ద్వారా చెల్లింపులు చేయాలనీ అధికారులకు సూచించారు. అలాగే గ్రామ , మండల, జిల్లా పరిషత్ లలో ఆమోదం పొందిన తర్వాతనే పనులు చేపట్టాలని తెలిపారు. మంత్రులు స్పందిస్తూ పాత పద్ధతి లోనే ప్రస్తుతం చెల్లింపులు జరుగుతున్నాయని, ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ స్పందిస్తూ ఉపాధి హామీ నిధులతో గ్రామ సభల్లో ఆమోదం పొందిన పనులను మాత్రమె చేయడం జరుగుతోందని, పంచాయతి తీర్మానం లేకుండా చేస్తున్న పనుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలను, నిబంధనలను పాటిస్తూ పనులు చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందిస్తూ గత ప్రభుత్వం లో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేసారని , ఇప్పుడిప్పుడే నిధులు రావడం , అభివృద్ధి మొదలు కావడం జరిగిందని, అభివృద్ధిని అడ్డుకోవద్దని అన్నారు.

## గుర్ల డయేరియా మరణాలకు పరిహారం ఇవ్వాలని తీర్మానం :

శాసన మండలి సభ్యులు డా.సురేష్ బాబు మాట్లాడుతూ గుర్ల లో డయేరియా తో 10 మంది మరణించడం విచారకరమని, డిప్యూటీ సి.ఎం స్పందిస్తూ ఒక్కొక్కరికీ లక్ష రూపాయల చొప్పున, జగన్ మోహన్ రెడ్డి రెండేసి లక్షల చొప్పున పరిహారం అందించారని, ప్రభుత్వం నుండి కూడా పరిహారం అందిస్తే బాధితులకు కొంత ఊరట లభిస్తుందని, ఈ విషయాన్నీ జిల్లా పరిషత్ ద్వారా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. చైర్మన్ అంగీకారం తో తీర్మానం చేసారు.

తాటిపూడి జలాశయంకు గురుపాటి బుచ్చి అప్పా రావు పేరును పెట్టాలని , వారు చేసిన సేవకు గౌరవంగా ఉంటుందని ఈ పేరును పునరుద్ధరించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని జెడ్.పి.టి.సి తెలిపారు. పేరును పునరుద్ధరించడానికి సభ తీర్మానం చేసింది.

ఈ సమావేశం లో పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, విజయనగరం శాసన సభ్యులు అదితి గజపతి రాజు, కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి , పార్వతీపురం శాసన సభ్యులు బోనేల విజయ్ చంద్ర , పార్వతీపురం జే.సి శోభిక, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, రెండు జిల్లాలకు చెందిన జెడ్.పి.టి.సి లు, ఎం.పి.పి లు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# విశాఖ వేదికగా రంజీ మ్యాచ్






**నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి**
**హిమాచల్‌ప్రదేశ్‌తో తలపడనున్న ఆంధ్ర జట్టు**

మధురవాడ అక్టోబర్ 25 మనం న్యూస్ : రంజీ ట్రోఫీ మ్యాచ్ శనివారం నుంచి విశాఖపట్నం పీఎం పాలెంలోని ఏసీఏ, వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రారంభం కానుంది. 29వ తేదీ వరకు రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్న మ్యాచ్‌ల్లో ఆంధ్ర జట్టు హిమాచల్‌ప్రదేశ్ జట్టుతో తలపడనుంది. మ్యాచ్ నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సెషన్‌లో ఆంధ్ర, మధ్యాహ్నం సెషన్‌లో హిమాచల్‌ప్రదేశ్ జట్లు నెట్స్‌లో ప్రాక్టీసు చేశాయి. ఆంధ్రజట్టు కెప్టెన్ ఎస్.కె.రషీద్, టి.విజయ్, కె.ఎస్.భరత్, జి.హెచ్.విహారి, కె.మహీప్ కుమార్, ఎం.వంశీకృష్ణ, ఎం.అభిషేక్‌రెడ్డి, కె.వి.శశికాంత్, అశ్విన్ హెబ్బర్, సీహెచ్ స్టీఫెన్, పి.సత్యనారాయణ రాజు, ఎ.లలిత్‌మోహన్, జి.మనీష్, ఎం.హేమంత్‌రెడ్డి, ఎస్.ఎం.డి.రఫీ, కె.కరణ్ షిండే తదితరులు జిమ్‌లో ముమ్మరంగా సాధన చేశారు.




## ఉచిత ప్రవేశం

ఏసీఏ, వీడీసీఏ స్టేడియంలో జరగనున్న రంజీ మ్యాచ్‌లను తిలకించేందుకు క్రికెట్ అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్టేడియం వద్ద 15వ నంబర్ గేట్ నుంచి ఉచిత ప్రవేశం ఉంటుంది. ఉదయం 8 గంటల నుంచి స్టేడియంలోకి అనుమతిస్తారు.